TGMUL/25/A1386

# తొలి అక్షరం

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 214 పేజీలు - 08 శుక్రవారం 27 జూన్ 2025

## ఆర్థిక క్రమశిక్షణ లేకుండా పాలన

### - చంద్రబాబు సర్కార్‌పై జగన్ విమర్శలు



**తొలి అక్షరం/అమరావతి, జూన్ 26:** ఏపి సిఎం చంద్రబాబు నాయుడుకు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని వైఎస్ అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు సర్కార్ మరోసారి రాజ్యాంగ ఉల్లంఘనపై మండిపడ్డారు. అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎపిఎమ్ డిసి ద్వారా మళ్లీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారని, రూ.5, 556 కోట్లకు బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారని విమర్శించారు. గతంలోనే హై కోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందని, అయినప్పటికీ ఎపిఎండిసి ద్వారా మళ్లీ అప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్ బిఐ నిబంధనల ప్రకారం ప్రైవేట్ వ్యక్తులు నేరుగా.. ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు డ్రా చేయడానికి వీల్లేదని హెచ్చరించారు. ప్రైవేట్ పార్టీలే.. నేరుగా నిధులు డ్రా చేసుకునేలా అవకాశం కల్పించిందని చెప్పారు.





● యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి ● డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి ● అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఎం పిలుపు

## మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి


**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 26:** మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యే మలయాళ చిత్ర మిగతావి 2లో

## షాంఘై సదస్సులో రాజ్‌నాథ్ సంచలన నిర్ణయం

☛ పహల్గామ్ ప్రస్తావన లేకపోవడంపై నిరసన

☛ జాయింట్ డాక్యుమెంట్‌పై సంతకానికి నిరాకరణ

**తొలి అక్షరం/బీజింగ్, జూన్ 26:** చైనా పర్యటనలో ఉన్న భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ షాంఘై సహకార సంస్థ సదస్సులో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ద్వైపాక్షిక ఒప్పందపై సంతకాన్ని తిరస్కరించారు. షాంఘై సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, సీమాంతర ఉగ్రవాదం గురించి ఆయన కీలక ప్రసంగం చేశారు. సమావేశం మిగతావి 2లో





## నగరంలో ఆషాఢ బోనాల సందడి

- గోల్కొండలో తొలి బోనం సమర్పించిన కవిత

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం


● 29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా

● నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/నిజామాబాద్,జూన్26:** నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు మిగతావి 2లో

## ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోల మృతి




**తొలి అక్షరం/రాయ్‌పూర్, జూన్ 26:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టుల మాడ్ డివిజన్ సీనియర్ కేడర్ అబూజ్‌మడ్ అడవుల్లో ఉన్నారన్న సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) మిగతావి 2లో

## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

● జూరాల రోప్ తెగిపోవడమే నిదర్శనం

● బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 26:** ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూరాలకు వరద ఉధృతి దృష్ట్యా ఇప్పటికైనా మిగతావి 2లో



## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది
భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ వ్యాఖ్య

**తొలి అక్షరం/ముంబై, జూన్ 26:** భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి.

మిగతావి 2లో

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

### - ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 26:** రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే పక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

### - అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 26:** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిరటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాది స్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు మిగతావి 2లో

## పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

- చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా
- ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



# మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలో ఓ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయితే, ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తారు. అలాగే తెలంగాణ ఎఫ్‌డీసీ, తెలుగు చిత్ర పరిశ్రమ తరపున కోరుకునేది ఒక్కటే. అలాంటిది ఇక్కడ జరిగిందని తెలిస్తే, వారిని ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. ఎఫ్‌డీసీ తరపున చిత్ర పరిశ్రమ పెద్దలతో మాట్లాడి తెలుగు సినిమాలోనూ పాటించేలా చేస్తాం. ఇది మన కర్తవ్యం. డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి మనమంతా ప్రతిజ్ఞ చేయాలి‘ అని దిల్‌రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. ‘నేనో చిన్న ప్రపంచంలో బతుకుతా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. నేను విశాఖ పోర్ట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ గురించి బైట్ ఇవ్వమని ఓ పోలీస్ ఆఫీసర్ అడిగారు. గౌరవం కొద్దీ ఇచ్చాను. కానీ, ఇప్పుడు ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసిన తర్వాత కొంతమంది పోలీస్ ఆఫీసర్‌లను కలిశా. వారు చెప్పిన విషయాలు విని, కచ్చితంగా దీనిపై మాట్లాడాలని పించింది. దీనిని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిష్యత్‌ను నాశనం చేయాలని అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి వాటికి అలవాటు పడితే కోలుకోవడం చాలా కష్టం. మీ స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలి. మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి. మన తల్లిదండ్రులు గౌరవంగా ఉండేలా చూడాలి. విజయం, డబ్బు, గౌరవం లేని పని చేయటం అనవసరం‘అని చెప్పుకొచ్చారు. అనంతరం రామ్‌చరణ్ మాట్లాడుతూ.. ‘మీ వయసులో ఉన్నప్పుడు అవగాహన కార్యక్రమాలకు స్కూల్ తరపున వెళ్లేవాడిని. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. ఒక విజయవంతమైన సినిమా చేసినప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే గొప్పగా ఉంటుంది. స్నేహితులతో కలిసి సాయంత్రం ఆడుతుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ, కుటుంబంతో హ్యాపీగా ఉండండి. మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజం బాగుచేసుకుందాం. ఈ విషయంలో పోలీస్‌శాఖ కృషిని ప్రశంసిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదాం.. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం‘ అని అన్నారు.

# షాంఘై సదస్సులో రాజ్‌నాథ్ సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం దీనిపై జాయింట్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేశారు. అయితే, అందులో పహల్గాం ప్రస్తావన లేకపోవడంతో ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను రద్దు చేయాల్సి వచ్చింది. చైనాలోని క్వింగ్డావోలో షాంఘై సహకార సంస్థ సభ్య దేశాల రక్షణ మంత్రిత్వస్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో భారత్, చైనా, పాకిస్థాన్‌తో పాటు 10 సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం రూపొందించిన జాయింట్ డాక్యుమెంట్.. ఉగ్రవాదంపై భారత కఠిన వైఖరిని సుస్పష్టంగా ప్రతిబింబించలేక పోయింది. అంతేగాక, ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లో చోటు చేసుకున్న పహల్గాం ఉగ్రదాడి ఘటనను అందులో ప్రస్తావించలేదు. అదే సమయంలో బలోచిస్థాన్ అంశాన్ని చేర్చి భారత్‌ను నిందించే ప్రయత్నం జరిగింది. దీంతో ఉగ్రవాదంపై భారత వైఖరిని నీరుగార్చేలా ఉన్న ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఉగ్రవాద అంశంపై సదస్సులో భిన్నాభిప్రాయాలు రావడంతో సమావేశం అనంతరం రక్షణ మంత్రుల సంయుక్త ప్రకటనను ఆర్గనైజేషన్ రద్దు చేసింది. పాకిస్థాన్ వల్లే ఈ జాయింట్ డాక్యుమెంట్ నుంచి పహల్గాం ప్రస్తావనను మినహాయించి ఉంటారనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఈ సదస్సుకు చైనా అధ్యక్షత వహిస్తోంది. అంతకుముందు ఈ సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాద విధానాన్ని సాధనంగా వాడుకుంటున్నాయని పరోక్షంగా దాయాదిని దుయ్యబట్టారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను పెంచి పోషించే దేశాలు అందుకుతగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పవన్నారు. అయితే, ఈ సదస్సులో వీరిద్దరి మధ్య ఎలాంటి పలకరింపులు జరగలేదని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇక, 2020లో గల్వార్ ఘర్షణ తర్వాత నుంచి భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. బెలారస్, చైనా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, పాకిస్థాన్, రష్యా, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి.

# ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందని ఆరోపించారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని అన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్.ఎల్.బి.సి టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, వట్టెం పంప్ హౌజ్ మునిగిపోయిందని, సుంకిశాల రిటేనింగి వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పుడు జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండటం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఎ÷÷-లోను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

(మొదటి పేజీ తరువాయి)

కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ‘ చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి‘ అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేక పోయారన్నారు.

# జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్‌ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్‌ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్‌ఎస్)లోకి అడుగుపెట్టి శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం-4 ఐఎస్‌ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్‌ఎక్స్ డ్రాగన్‌లట్ ఆక్సియం-4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది. ఇలా ఐఎస్-ఎస్ చేరుకున్న మొదటి భారతీయుడి రికార్డు కూడా శుభాన్షు శుక్లా ఖాతాలో చేరింది. 28 గంటలు ప్రయాణించిన డ్రాగన్ అంతరిక్ష నౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్‌ఎస్)ను చేరుకుంది. భూమికి 418 కిలోమీటర్ల ఎత్తులో ఎగురుతూ, గంటకు 17,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఐఎస్-ఎస్ ని చేరుకోవ డానికి అంతరిక్ష నౌక అనేక విన్యాసాలు చేయాల్సి వచ్చింది. 60 కంటే ఎక్కువ సైన్స్ ఎక్సపరిమెంట్స్ నిర్వహిస్తారు. క్యాన్సర్ పరిశోధన, డీఎన్‌ఏ రిపేర్ వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. భారత్ నుంచి శుభాన్షుతో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నియెవ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గీ విట్సన్ ఈ వ్యోమనౌక ద్వారా ఐఎస్‌ఎస్ చేరుకు న్నారు. మిషన్ పైలట్ అయిన శుక్లా, అంతరిక్షంలోక వెళ్లిన రెండో భారతీయుడిగా హిస్టరీ క్రియేట్ చేశారు. అంతకుముందు 1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లారు. దాదాపుగా 4 దశాబ్దాల తర్వాత మరో భారతీయులు స్పేస్‌లోకి ప్రవేశించారు.

# పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

- చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా
- ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



**తొలి అక్షరం/ములుగు,జూన్26:** తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ‘ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,‘ అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ‘ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం‘ అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ‘ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,‘ అని అన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ‘ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి‘ అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

# ఆదివాసీల హక్కుల బాధ్యత మంత్రి సీతక్కదే

- అణచివేత నుంచి వారిని కాపాడాలి
- మావోయిస్ట్ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన

**తొలి అక్షరం/ములుగు,జూన్26:** ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులు, కేసుల బెదిరింపులతో గూడేలను ఖాళీ చేయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్‌గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదనేది అందరూ మాట్లాడుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌పై, 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన పీసా చట్టంపై, 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్‌ఆర్‌ఏ, 1/70 చట్టాన్ని సీతక్క మరచిపోయిందా.. అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఆదివాసీలు, భారత రాజ్యాంగం గురించి పదే పదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవులు కొన్ని వేల సంవత్సరాలుగా ఈ దేశ సందపను కాపాడుతున్న ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలను కాపాడుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు.

# నగరంలో ఆషాఢ బోనాల సందడి

## - గోల్కొండలో తొలిబోనం సమర్పించిన కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 26:** ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నగరంలో సందడి మొదలయ్యింది. ఈ క్రమంలో గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.

# నిజామాబాద్ పసుపు బోర్డు రైతులకు గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

# ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోల మృతి


(మొదటి పేజీ తరువాయి)

నారాయణపుర్, కొండగావ్ ఎస్టీఎఫ్(స్టేట్ టాస్క్ ఫోర్స్) సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. బుధవారం సాయంత్రం నుంచి జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళామావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒక ఇన్సాస్ రైఫిల్, ఆయుధంతో పాటు వైద్య పరికరాలు, ఇతర సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# మరో మూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

- ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్26:** మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్‌ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.



# ప్రజలకు అందుబాటులో ఉంటూ... ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటా...

● పల్లెబాటలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హన్మాడ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి





**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 26:** మండలంలోని కోరిపెల్లి గంట్లకుంటా గ్రామంలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై, వారి జీవన పరిస్థితులు, అవసరాలు, సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు తాగునీటి సమస్య, పింఛన్లు, రోడ్ల పరిస్థితులు, ఆరోగ్య సదుపాయాలపై తమ అభ్యర్థనలు వివరించారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.కోరిపెల్లి గంట్లకుంటా గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మీరు చూపిస్తున్న ఆదరణ, విశ్వాసం నా బాధ్యతను పెంచింది. ఈ గ్రామాన్ని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గారి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తాం. రహదారులు, నీటి సౌకర్యాలు, ఆరోగ్య కేంద్రం వంటి మౌలిక వసతులపై కృషి కొనసాగుతుంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించుకోవాలి. మనకు అభివృద్ధి కావాలంటే మన పార్టీకి ఓటు వేయాలి. నేడు మీరు చూపిన ప్రేమను రేపు ఓటుగా మార్చాలి. ఈ పల్లెబాట ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడమే లక్ష్యం అన్నారుపాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి మా నాయకత్వం నిరంతరం శ్రమిస్తోంది. ప్రతి ఒక్క కుటుంబం అభివృద్ధి పథంలో నడవాలి అనేది మా పార్టీ సంకల్పం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. ఉపాధ్యక్షులు రంగు మురళి. మండల నాయకులు,తోటకూరి శ్రీనివాస్. ఎం డి మక్తర్ పాషా. కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మీరే నా.. సాక్షీభూతం..!!



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 26:** నాయకులు నన్ను మరిచారేమోనేను.. నేనే.. రామన్నపేటను..! గుర్తున్నా లేనట్లు చూస్తున్నారేమో 1952 నుండి 2009 వరకు ఆరుట్ల మొదలు ఉప్పునూతల వరకునియోజక వర్గంగా రాజ్యమేఓ.. వెలుగు వెలిగిన నేను ఇప్పుడు నలిగి మూలుగుతున్నాను జనాభా తగ్గినదన్న నెపమేసిడీలిమిటేషన్ లో కుంపటేసి ఒక్కొక్కటిగా ముఖ్య కార్యాలయాల తొలగించేందుకు ప్రణాళికలేస్తూ నన్ను గోడమీద నిలబెట్టి దండేసేందుకు ప్రయత్నమేదో జరుగుతున్న దనిపిస్తున్నది.. ఓ.. నా బిడ్డలారా.. జెర.. సోంచాయించుండ్రీ నన్ను మరుగున పడేయకుండ్రీ బూరూడబీకిన కోడిని చేయకుండ్రీ మిము కన్న మీ మట్టి సాక్షిగా మీ నా భవితకు మార్గమయ్యి మీ అభివృద్ధిని నిలబెట్టుకునేందుకు నన్ను మళ్ళీ గా.. అసెంబ్లీలో కనిపించేలా చేయి చేయి కలిపి పోరు చేస్తారు కదూ పాత నియోజకవర్గమైన నన్ను కొత్త నియోజకవర్గంగా ప్రకటించేలా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలచే కేంద్రానికి సిఫారసు చేయించేలా నా బిడ్డలైన మీరందరూ.. కృషిచేసి నాకు జవసత్వాలందించరా..!మిము కన్న రుణం తీర్చుకోరా..!! రామన్నపేట నియోజకవర్గంగా ఉన్న నా పునర్వైభవానికి మీరే సాక్షీ భూతమై నిలువగలరని మనసారా ఆశిస్తున్నా... (ప్రజా ప్రతినిధులకు.. ప్రభుత్వ పెద్దలకు.. ప్రజా బంధువులకు.. నమస్సులతో.. )

– నేను.. నేనే.. రామన్నపేట బిడ్డను పాల్వంచ హరికిషన్‌ను 9502451780

# సిపిఐ 18వ మహాసభలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

● రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు ప్రభుత్వానికి పట్టదా !

● రామన్నపేట ఆసుపత్రిని వంద పడకలకు పెంచాలి

● ధర్మారెడ్డి పల్లి కాల్వ పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలి

● సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

**తొలి అక్షరం/రామన్నపేట, జూన్ 26:** రామన్నపేట ప్రభుత్వాసుపత్రిలోని సమస్యలు ఇంకెప్పుడు పరిష్కరిస్తుందని, ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలు పట్టించుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలోని మల్లిఖార్జున గార్డెన్ లో ఉట్కూరి భగవంత అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ 18వ మహాసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గత 55 ఏళ్లుగా ఈ ప్రాంతంతోపాటు, చుట్టుప్రక్కల మండలలలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ అభివృద్ధి కావాల్సిందిపోయి రోజురోజుకు శిథిలావస్థకు చేరుతుందని, దింతో పేదలకు వైద్యం పెనుబారంగా మారుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని మౌలిక సమస్యలు పరిష్కరించి, వంద పడకల ఆసుపత్రిగా మార్చి మండల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించే లక్ష్యంతో గత 20 ఏండ్ల క్రితం చేపట్టిన ధర్మారెడ్డి పల్లి కాల్వ నేటికీ పూర్తి కాకపోవడంతో రైతాంగం సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని, ప్రభుత్వాలు మరీనా కాల్వ పూర్తి కావడంలేదని విమర్శించారు. కాల్వ పునర్నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతాంగానికి పూర్తి స్థాయిలో పరిహారం అందకపోగా, ఇరిగేషన్ అధికారులు మార్కింగ్ మూలంగా అనేక మంది పేదల ఇండ్లు, ఇంటి స్థలాలు కోల్పోకుండా పేదలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బాలగోని సత్యనారాయణ, మహిళా సంఘం అధ్యక్షురాలు బండి జంగమ్మ, బోడ సుదర్శన్, మాణిక్యం, మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహ్మా, ఎర్ర రమేష్, రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య విరమళ్ళ ముత్తయ్య, ఉట్కూరి కృష్ణ, కళ్లెం రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.




# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి: ఎస్సై సురేష్





**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 26:** నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని నరసింహుల పేట మోడల్ స్కూల్లో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్. ఆదేశాల మేరకు విద్యార్థులకు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వి నియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్స నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ మాట్లాడుతూ యువతను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్ అని, మత్తు బారి నుంచి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటకు రావడం కష్టమని తెలిపారు. యువత మత్తు సేవించి తమ శరీరాన్ని అనారోగ్యం పాలు చేసుకుంటున్నారన్నారు. వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సమాజపరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుందని, డ్రగ్స్‌కు బానిసైన వారి కోసం ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 14446 కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు మహబూ బాద్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేయడంలో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు కార్యక్రమం: మండల ఏఈ పాండు



**తొలి అక్షరం/నరసింహుల పేటజూన్ 26:** నరసింహుల పేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు కార్యక్రమం నరసింహుల పేట ఎస్సీ కాలనీలో లో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల ఏ ఈ పాండు మాట్లాడుతూ కాలనీవాసులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క ఇంటి పరిసరాలలో బట్టలు ఆరవేయడానికి జిఐ వైరు వాడరాదు అలాగే పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని విద్యుత్ శాఖ వారు ఎస్సీ కాలనీ వాసులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు **రైతులకు సూచనలు** రైతులు, వినియోగదారులు స్వయంగా చిన్న మరియు పెద్ద కరెంట్ పనులను సొంతంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి . కావున రైతులు అప్రమతంగా ఉండాలని , ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము. విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరు. విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు అనగా, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో నాణ్యత గల,అతుకులు (joints) లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండి.గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందండి. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన TGNPDCL టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సహకరించగలరని విద్యుత్ వినియోగదారులను కోరారు ఇట్టి కార్యక్రమంలో , లైన్మెన్ చలమయ్య ఏ ఎల్ ఎం సుధాకర్ ఏఎల్ఎం అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# సొంతింటి కల నేరవేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

● టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం నందమూరి నగర్ కాలనీకి చెందిన సింగం మమత –కళాకర్ ల ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసి శు భాకాంక్షలు తెలిపిన టిపిసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటి ఛైర్మెన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారాపు శిరీష రాము,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ,మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భాను ప్రకాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,లావుడ్య తిరుమల్ ఆవుల శ్రీను, చల్ల పాపిరెడ్డి, మెరుగు విజయ్,ఈదునూరి ప్రభాకర్,కకర్ల నాగయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్, బూర్గు నరేష్, మోతె విక్కీ, కనకం రాజేష్,తదితరులు పాల్గోన్నారు.



# సిపిఐ మండల నూతన కమిటీ ఎన్నిక



సిపిఐ మండల కార్యదర్శిగా మారుపాక వెంకటేశం



సిపిఐ మండల సహాయ కార్యదర్శిగా మహ్మద్ నయీమ్



సిపిఐ మండల సహాయ కార్యదర్శి బత్తిని నరేష్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 13వ మండల మహాసభ బుధవారం రోజున ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గల జేఏఎస్ గార్డెన్లో నిర్వహించారు. ఈ మహాసభలో నూతన మండల కమిటీ ఎన్నిక జరిగింది .సిపిఐ మండల కార్యదర్శిగా మారుపాక వెంకటేష్ ,సహాయ కార్యదర్శులుగా ఎండి నయీమ్, బత్తిని నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సిపిఐ సీనియర్ నాయకులకు, మండల నాయకత్వానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ మండల ప్రాంతంలోని ప్రజా సమస్యలపైన పోరాడతామని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన పేదవారికి అందేలా పోరాటాలు నిర్వహిస్తామన్నారు .ఈ ప్రభుత్వం అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు త్వరలోనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి కాకుండా, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

# మానవత్వం చాటుకున్న లక్ష్మీనరసింహాస్వామి ఆటో యూనియన్ నీర్నేంల



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 26:**రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల రవి వర్మ (యాదయ్య) లక్ష్మీనరసింహస్వామి ఆటో యూనియన్ సభ్యులు అనారోగ్యంతో మృతి చెందగావిషయం తెలుసుకున్న తోటి సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసినారుఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆటో యూనియన్ నీర్నంల సభ్యులుగంగుల వెంకటరెడ్డినేమనంది యాదయ్య నోముల శంకరయ్యఎండి మహిముద్దీన్‌కోయగూర సైదులుఏ బూసి లింగస్వామిసుర్వి. నరేష్‌నేమనంది. నరేష్ పాల్గొన్నారు

# పాము కాటుతో నాలుగేళ్ల బాలుడు మృతి

### - బాలుడి మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

**తొలి అక్షరం/మరిపెడ జూన్ 26:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం దంటకుంట తండ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది ప్రమాదవశాత్తు పాముకాటుతో గ్రామానికి చెందిన గూగులోత్ భీమ్య నాలుగేళ్ల చిన్న కుమారుడు గూగులోత్ రమేష్ మృతి చెందాడు దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి పలువురి ద్వారా విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మృతుడి నివాసానికి వచ్చి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు అండగా ఉంటాం అధైర్య పడొద్దు అని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కాలు నాయక్ మాజీ సర్పంచ్ గుగులోతు భరత్ భూక్య వెంకన్న హరి గణేష్ కంపల్లి జానీ నున్న మనోహర్ తదితరులు పాల్గొన్నారు





# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**- చేసిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 26:** ఈనెల 10వ తేదీన అకాల మరణం చెందిన తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధ హమాలీ కార్మికుడు ఆది యాకయ్య కుటుంబానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ఐదువేల ఆర్థిక సాయంని అందించారు మా యూనియన్ లో సభ్యుడిగా ఉన్న ఆది యాకయ్య కుటుంబం తరపున మార్కెట్ పాలక మండలికి , చైర్మన్ గంట సంజీవరెడ్డి గారికి,మార్కెట్ ప్రత్యేక శ్రేని సెక్రటరీ అమరలింగేశ్వర రావు గారికి మా యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్, చిదిరాల వసంతరావు, ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివారపు శ్రీధర్, తెలంగాణ హమాలి అండ్ మిల్ విల్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మిట్ట గడుపుల వెంకన్న ,బండి రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## పాముకాటుతో వృద్ధురాలు మృతి



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 26:** రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన గట్టు చంద్రమ్మ వయసు (75) ఈరోజు మధ్యాహ్నం గురువారం ఒంటిగంటకు ఇంటి పక్కన చెట్టుకు ఉన్న పాము కాటు వేయడం జరిగింది చుట్టుపక్కల వాళ్ళు చూసి చేతికి ర క్తం కారడం చూసి వెంటనే రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది ప్రథమ చికిత్స అనంతరం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పాము కాటు విషం ఎక్కువ కావడంతో మధ్యాహ్నం మూడు 35 నిమిషాలకు ఆమె నల్గొండ ప్రభుత్వాసుపత్రిలో కన్నుమూశారు .గట్టు చంద్రమ్మ ప్రాణాలు విడిచింది డాక్టర్లు నిర్ధారణ చేశారు

## సిబిల్ స్కోరు సంబంధం లేకుండా రాజీవ్ యువ వికాసం అందించాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన యువకులందరికీ సిబిల్ స్కోర్ సంబంధం లేకుండా అందించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ అధికారికి వినతి పత్రం అందించడం జరిగింది.

## ఆర్టీఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట ముచ్చట



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లిలోని చౌరస్తాలో ఆర్టీఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి స్థానికులతో కలిసి టీ హొటల్ వద్ద ఊరి జనాలతో మాట ముచ్చట్లలో మునిగిపోయారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన లబ్ధిదారుడు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ళఅరూర్ గ్రామంలో ఇందిరమ్మా ఇల్లు లబ్దిదారు యట సంతోష యొక్క ఇంటీకీ ముగ్గు పోయడం జరిగింది.ఈ కార్యక్రమనికి సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నర్సింహా రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, లక్ష్మి నరసింహ దేవస్థానం ధర్మకర్త బండి రవి ముదిరాజ్ మరియు పిట్టల సుధాకర్, చిలకమర్రి నరసింహ చారి, మాటూరి మొగిలియ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వారి కుటుంబనికి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# వాటర్ షవర్‌లను ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో చెరువు దగ్గర వైకుంఠ ధామం దగ్గర ప్రజల సౌకర్యార్థం (అంత్యక్రియల అనంతరం) స్నానాలు చేయుట కొరకు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,తండ్రి సొంటి రెడ్డి ప్రతాప్ రెడ్డి వారి స్మారకార్థం వాటర్ షవర్ లను ఏర్పాటు చేసి ప్రారంభించిన, నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కెవి సుబ్బారెడ్డి,సాయికృష్ణ చల్లా పాపిరెడ్డి,పోలిశెట్టి భాను,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లౌడియా తిరుమల్,ఆవుల శ్రీనివాస్ ఇదినూరి ప్రభాకర్,ఈదునూరి దిలీప్,కక్కెర్ల నాగయ్య,భూర్గు నరేష్ మోటం కిట్టు, రామారావు రాము,ముద్రబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**● జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద టి యు డబ్ల్యూ జే-హెచ్-143 ఆధ్వర్యంలో జర్నలిస్టుల నిరసన**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 26:** టి యు డబ్ల్యూ జే హెచ్-143 మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ మద్దినేని గుట?య్య మాట్లాడుతూ,జర్నలిస్టులపై దాడులు అమానుషం అన్నారు. ప్రభుత్వం మీడియా వ్యవస్థను బలోపేతం చేయడానికి సహకారం చేయడానికి బదులుగా దాడులకు పాల్పడం జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిగా మీడియాను కట్టడి చేయడం సరికాదని ఆయన విమర్శించారు. ప్రభుత్వంలోకి రాక ముందు మీడియాను వాడుకుని నేడు అదే మీడియాను అనుగదొక్కే ప్రయత్నం చేస్తే గత ప్రభుత్వానికి పట్టే గతి పడుతుందని హెచ్చరించారు. తక్షణమే ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హనుమండ్ల రామకృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్ల రాజు, ఎండి గౌస్ పాషా, దేవేంద్ర చారి, కటుకూరి ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మయ్య, అమ్మటీ వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, సుబ్రమన్యం, అంబాల కుమార్, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, లక్ష్మణ్, మహేష్, యాకన్న, కిషన్ నాయక్, మల్లయ్య గౌడ్, భీమా నాయక్, బొడ్డుపల్లి ఉపేందర్, శివ వర్మ నాయక్, కేలత్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక గ్రామంలో అరులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**● గ్రామ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి**





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 26:** దుబ్బాక గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి మేడి గణేష్ శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ వాసవికంగా ఇల్లులేని అత్యంత నిరుపేదల పేర్లు మొదటి లిస్టులో పెట్టకుండా కొంతమంది రాజకీయ ప్రోద్బలంతొ అనర్హులను లిస్ట చేర్చి, అర్హులైన వారిని విస్మరించడం సరికాదని అన్నారు. అనేకమంది గుడిసెల్లో మగ్గుతున్న వారికి ఇల్లు రాలేదని వాపోతున్నారని అన్నారు. వారికి వెంటనే అవకాశం కల్పించాలని అన్నారు. అదేవిధంగా గ్రామంలో నిరుపయోగంగా ఉన్న గోపాలమిత్ర భవనాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి పశువైద్యాధికారిని నియమించాలని అన్నారు. వాటర్ ట్యాంకు మెట్లు శిథిలావస్థకు చేరడంతో నాలుగు సంవత్సరాల నుండి ట్యాంకు కడకపోవడంతో అపరిశుభ్రంగా పేరుకుపోయింది వెంటనే ట్యాంక్ మెట్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. దుబ్బాక గ్రామ సమస్యలపై రమణపేట మండల కేంద్రం కు వచ్చిన జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ నాయకులు గుండాల నరేష్,గట్టు గోపయ్య, గట్టు నర్సింహా, గుండాల అనిల్ కుమార్, కంబాలపల్లి మత్స్యగిరి, కంబాలపల్లి శ్రీశైలం,గట్టు సుందరయ్య,గట్టు మహేష్ గాద రాజ్ కుమార్,నల్ల నర్సింహా,పుట్టల ఉదయ్కుమార్, గట్టు గోవర్ధన్,గుండాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ బియ్యానికి చివరి తేదీ జూన్ 30



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 26:** ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లాలోని రేషన్ కార్డుదారులకు తెలియజేయునది ఏమనగా మూడు నెలలకు సంబంధించి రేషన్ బియ్యాన్ని ఈనెల 30వ తేదీ లోపు సంబంధిత రేషన్ షాపుల నుండి తీసుకొన వలసిందిగా జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు,కావున జిల్లాలోని రేషన్ కార్డు దారులు వారి గ్రామాలు పట్టణాలలో ఉన్నటువంటి రేషన్ షాపుల నుండి బియ్యాన్ని తీసుకున్నవలసిందిగా ఆయన కోరారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవా పండుగ ఘనంగా జరుపుకోవాలి

**● ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ**



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 26:** గురువారం మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సదస్సు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మహబూబాద్ జిల్లా ఇన్చార్జ్ కోళ్ల శివ మాదిగ. కో ఇన్చార్జ్ అశోక్ మాదిగ మాట్లాడుతూ జూలై ఏడో తారీఖున ఎమ్మార్పీస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా గద్దె నిర్మించి జెండా పండుగ చేయాలి గ్రామాలలో పండుగ వాతావరణం తెచ్చేలా జరుపుకోవాలని సీనియర్ నాయకులు ప్రజా సంఘ నాయకులు నూతన నాయకత్వంతో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవా పండుగ ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలెపాక నాగరాజు మాదిగ. మంద సాయి బాబా. జల్లే యాకాంబ్రం మాదిగ. ఎంఎస్పి జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ మాదిగ జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ ఎమ్మార్పీ సీనియర్ నాయకులు మిట్ట గడుపుల యాకయ్య మాదిగ గద్దల యాకస్వామి కోరుకొండ పల్లి గ్రామ అధ్యక్షులు కరుణాకర్ కేసంద్రం గ్రామ విలేజి ఉపాధ్యక్షులు పందుల శ్రీను మాదిగ.గాంధీ పురం ఐలేష్ తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్రంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**● సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు వినతి**





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 26:** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించి సమస్యలు పరిష్కరించి మండల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని రామన్నపేట ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతు రావుకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల ల పెంటయ్య మాట్లాడుతూ ఆసుపత్రిలో 22 మంది డాక్టర్లకు కేవలం నలుగురు మాత్రమే రెగ్యులర్ గా ఉండడం వచ్చే డాక్టర్లు కూడా సకాలంలో రాకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రసవాలు కూడా సరిగ్గా జరగడం లేదని అన్నారు. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులుడి రోగులపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో ప్రకటించిన మాదిరిగా 100పడకలుగా మార్చి నూతన భవనానికి నిధులు కేటాయించి సమస్య పరిష్కారం చేయాలన్నారు. ఆస్పత్రి నిర్వహణపై పర్యవేక్షణ పెంచాలని, వెంటనే గైనకాలజిస్టును స్థానికంగా ఉండే విధంగా,కాన్పుల సంఖ్య పెరిగే విధంగా చూడాలని, పేదల వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయ భాస్కర్,బావండ్లపల్లి బాలరాజు,గొరిగె సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం,గుండాల నరేష్,గుండాల ప్రసాద్,బావండ్లపల్లి సత్యనారాయణ,

# "తల్లికి వందనం" అంటూ వంద మొక్కలు నాటిన హరి భూషణ్ పటేల్

**● పట్టణ అధ్యక్షుడు మాజీ సైనికుడు, సేవా ధర్మ నిష్టకు ప్రతిరూపమైన కొరమోని హరి భూషణ్ పటేల్ జన్మదినం ● జన్మదినం సందర్బంగా సీఎస్కే కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక పంచాయతన క్షేత్రంలో భక్తిపూర్వకంగా ప్రత్యేక పూజలు ● నాగులపల్లి రోడ్డులో గల వైకుంఠధామం వద్దకి వెళ్లి కుమారుడు కొరమోని నీరజ్ పటేల్ సమాధికి ఘనంగా నివాళి**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 26:** భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు, మాజీ సైనికుడు, సేవా ధర్మ నిష్టకు ప్రతిరూపమైన కొరమోని హరి భూషణ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఈరోజు షాద్ నగర్ సీఎస్కే కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక పంచాయతన క్షేత్రంలో భక్తిపూర్వకంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పదవ వార్డు నాగులపల్లి రోడ్డులో గల వైకుంఠధామం వద్దకి వెళ్లి, కుమారుడు కొరమోని నీరజ్ పటేల్ సమాధికి ఘనంగా నివాళులర్పించారు. ఆ తరువాత అదే ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణకు భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు."తల్లికి వందనం" అనే చైతన్యదాయక సూత్రంతో, హరి భూషణ్ పటేల్ తమ కుమారుడు మరియు తల్లిదండ్రుల పేరుపైన మొత్తం 100 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొని మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిందని ఒక ప్రకటన లో తెలిపారు.

## 12వ వార్డ్‌లో ఆషాడమాసం ప్రత్యేక పూజలు



తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 26: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ గురువారం: ఆషాడ మాసం తొలి రోజు గురువారం పురస్కరించుకొని పెద్ద జానంపేట 12వ వార్డులో పోచమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి అర్చనలు అభిషేకాలు చేశారు. ఈ మాసంలో గ్రామ దేవతలకు బోనాలు పోతురాజుల విన్యాసాలు ఈ మాసంలో ప్రత్యేకంగా దేవాలయాలను అలంకరించి భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి బోనాలు సమర్పిస్తారు. అమ్మవారి కృపా కటాక్షాలు సమస్త భక్తజనులను కాపాడుతుందని భావిస్తారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులను మలగారి సత్యనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆకుల ప్రదీప్, కానుగు అనంతయ్య, నందకిషోర్, కాంగ్రెస్ నాయకులు దిలీప్, తాలూకా బిసి అధ్యక్షులు కత్తి శేకరప్ప, సుదీప్ జాదవ్, టిఆర్ఎస్ నాయకులు అభిలాష్, అమరలింగేశ్వర ప్రవీణ్, గంగ్రతి శివయ్య, రాజయ్య, గంగ్రతి కిరణ్, కిరణ్, పి.రవి,పి.రాజు, ఎం. కృష్ణ, హరీష్, శ్రీశైలం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాటి ఇందిరా ఎమర్జెన్సీకీ నేటి మోడీ అప్రకటిత ఎమర్జెన్సీకీ తేడా ఏమీ లేదు

- ఆలేరు నిరసన సభలో సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26: 1975 దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి వందలాది మంది ప్రజా నాయకులను,ప్రజాస్వామిక వాదులను,మేధావుల గొంతు నొక్కి,కమ్యూనిస్టు విప్లవ కారులను బూటకపు ఎన్ కౌంటర్ లలో కాల్చి చంపి,చివరికి ప్రతిపక్ష పార్టీల నాయకులను కూడా వదలకుండా అక్రమంగా అరెస్టులు జైళ్లపాలు చేసి దేశంలో అప్రజాస్వామిక పాలనను కొనసాగించిన అప్పటి కాంగ్రెస్ ఇందిరా గాంధీ ప్రభుత్వం అనుసరించిన రాజకీయ విధానం అత్యంత ప్రమాదకరంగా, పాశవికంగా మారిందని,దేశంలో కనీస ప్రజాస్వామిక స్వేచ్ఛను, హక్కులను దుర్మార్గంగా హరించివేసిన ఇందిరా గాంధీ ప్రభుత్వం, దేశంలో చీకటి పాలనను కొనసాగించిందని, ఎమర్జెన్సీని ఎత్తివేశాక జరిగిన జనరల్ పార్లమెంట్ ఎన్నికలలో ప్రజల నుండి గుణపాఠం తప్పలేదని,కాల క్రమంలో గోరంగా రాజకీయ పతనంను అనుభవించి ందని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.శుక్రవారం నాడు ఆలేరు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో నాటి ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ,నేటి బీ జే పీ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అప్రకటిత ఎమర్జెన్సీ దాని దుష్ఫలితాలు అనే అంశంపై సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది.అంతే కాదు,బీ జే పీ మోడీ ప్రభుత్వం, జీ ఎస్ టీ పేరుతో అతి సామాన్యుల నుంచి మొదలుకొని మధ్యతరగతి, కార్మికులు, చిరు ఉద్యోగులు,కష్టజీవుల, పేదల మీద అదనపు ఆర్థిక భారాలను మోపి కోలుకోలేని స్థితికి నెట్టివేసిందే తప్ప ప్రజలకు ఒక్క ప్రయోజనకరమైన పనిని ఈ 11 సంవత్సరాలలో చేసింది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, ఏ ఐ కే ఎం, ఎస్,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు వంగాల నర్సింహారెడ్డి,చిర బోయిన కొమురయ్య,కల్లెపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చల్లకొండ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్26: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)లోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ఆంధ్రజ్యోతి విలేకరి చల్లకొండ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు.టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , మండల ప్రధాన కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత గౌడ్ , మండల కార్యవర్గ సభ్యులు సోలిపురం నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

## బలమైన శక్తిగా నిలవాల్సిన యువత.. మాదక ద్రవ్యాల మత్తులో చిత్తు కావొద్దు

- షాద్ నగర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఉదయ
- ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ
- మాదకద్రవ్యాల వాడకం పై విద్యార్థులకు అవగాహన

తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 26: బలమైన శక్తిగా నిలవాల్సిన యువత.. మాదక ద్రవ్యాల మత్తులో చిత్తు కావొద్దు అని ఐసిడిఎస్ సిడిపిఓ ఉదయ విద్యార్థినీ విద్యార్థులను కోరారు. షాద్ నగర్ పట్టణ కేంద్రంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నశా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, మరియు డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా యువతీ యువకులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలు భవిష్యత్తులో వారి జీవితాన్ని ఏ విధంగా నాశనం చేస్తుంది, సమాజంలో వాళ్ళు ఎలాంటి నిరాదరణకు గురవుతారు, అంశాలపై ఈ సందర్భంగా విద్యార్థులతో చర్చించారు. అదేవిధంగా ర్యాలీగా షాద్ నగర్ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి మదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తదనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తూ సమాజంలో తమ వంతు బాధ్యతగా ఉండాలని తెలియజేయడం జరిగింది. భావితరాల భవిష్యత్తుకు మీరే పునాదులు సమాజంలో బాధ్యతాయుతంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ప్రణయ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కమల కళాశాల లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థులు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ విజయలక్ష్మి, సంధ్య, వెంకటమ్మ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి






తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 26: గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కోర్ట్, ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి పాల్గొని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు.అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ ఎం.ఆర్.ఓ ఆఫీసు నుండి మీదుగా నెహ్రూ చౌరస్తా కోర్ట్ సెంటర్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సమాజానికి మహమ్మారిలా మారిన మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పాఠశాలల నుండే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు చెబుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాల భారీన పడినట్లయితే మళ్లీ వెనక్కు రాలేరని పేర్కొన్నారు.స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకునే చర్యలతోనే మత్తు పదార్థాల నియంత్రణకు వీలు కలుగుతుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులతో నిరంతరం వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని,వారి అలవాట్లను గమనించాలన్నారు. ప్రస్తుత సమాజంలో అందరూ బిజీగానే ఉంటున్నారని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజు మాట్లాడుతూ వారికి ఉన్న ఇష్టాలను తెలుసుకోవాలని ఏం చేయాలనుకుంటున్నారనే విషయాలను తెలుసుకుని సకారాత్మక ఆలోచనా దృక్పథంతో ముందుకు తీసుకువెళ్లాలన్నారు.ఈ సందర్భంగా ప్లెడ్జ్ వాల్ పై డ్రగ్స్ నియంత్రణ కై సంతకాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ధనమ్మ, అడిషనల్ ఎస్పీ తిరుపతి రావు, ఎక్సైజ్ అధికారి కిరణ్, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మెన్ నాగావాణి, సఖీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు అంటే ఇంత చులకన

- బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాలి
- బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26: బీసీలు 60 శాతం ఉన్న రాజకీయంగా 12% దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యేలు మీరే ఎంపీలు మీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు ఎంపిటిసిలు, జడ్పీటీసీలు అయితే గిట్ల ఓర్వలేరా బీసీ రిజర్వేషన్ పెంచుటకు న్యాయపరమైన చిక్కులు ఎలాంటివి లేవన్నారు. రాజ్యాంగంలోని 253 డి6 టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు ఖరారు చేసుకోవచ్చని ఉన్న బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. పక్క రాష్ట్రం బీహార్లో 69 శాతం తమిళనాడులో 70% అమలవుతుంటే ఇక్కడ ఎందుకు సాధ్యం కాదన్నారు. హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లేల్లాల బాల నరసయ్య, రాదరపు మల్లేశం, ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్ ప్రధాన కార్యదర్శులు పైల్ల సతీష్, వేముల దశరథ, కార్యదర్శులు బండ నరసింహ, సుతారపు వెంకన్న,బత్తిని సతీష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ కక్కరేని మల్లేష్, కోశాధికారి కడమంచి సైదులు, బూత్ అధ్యక్షులు , కార్యకర్తలు ఐట్టబోయిన ఆంజనేయులు, నాయని ఉపేందర్ , ముక్కాముల గణేష్, ఆళ్ల శివప్రసాద్, శ్యామల నరేందర్ , మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

## గంధమల్ల రవి కుటుంబాన్ని పరామర్శించిన కల్లూరి రామచంద్రారెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామానికి చెందిన గంధమల్ల రవి ఇటీవల యాదగిరిగుట్టలో ఆత్మహత్య చేసుకొని మరణించారు. గురువారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించిన కల్లూరి రామచంద్రారెడ్డి.రవికి ఇద్దరు ఆడపిల్లలు అని తెలిసి వారి ఉన్నత చదువుల కొరకు వారికి 50,000 రూపాయల ఆర్థిక సాయం చేసి పిల్లలకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి.ఈ కార్యక్రమంలో సైదాపురం గ్రామశాఖ అధ్యక్షులు నంద సిద్దులు, మాజీ ఎంపిటిసి బీర్ల మహేష్, మాజీ వార్డు సభ్యులు కుమార్, మాసాయిపేట బిఆర్ఎస్ నాయకులు బండ సిద్దులు, స్వామి,పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్26: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పలు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. తుక్కాపురం,కూరెళ్ల, పుల్లాయిగూడెం, ఖప్రాయపల్లి, రాఘవాపురం, దుప్పల్లి, నర్సాపురం గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు, లింగరాజుపల్లీ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థానలు చేశారు. ఖప్రాయపల్లి గ్రామంలో వాటర్ ఫిల్టర్ ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాయిగూడెం పాల సంఘం చైర్మన్గా ఊదరి రాములు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో పాల సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. చైర్మన్గా ఊదరి రాములు ఎన్నిక కాగా డైరెక్టర్లుగా కొండ చంద్రారెడ్డి, గంగాధరి రాజులను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు కొమ్మిడి లక్ష్మారెడ్డి, బీజని బాలరాజ్, బీజని సత్తయ్య, భేతి వెంకట్ రెడ్డి, బొడ్డు అయిలయ్య, బేతి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్లో చేరిక



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. చుంచు వీరస్వామి, చుంచు అంజయ్య, చుంచు అనిత, పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూన్ 26: ములుగు జిల్లా తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి విలేకరి చల్లకొండ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు.రోజురోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణ కోసం రక్షణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. టీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర నాయకులు సుక్క అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నల్ల బాల నరసింహారెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, తాజామాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, లింగరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర రాజిరెడ్డి, తాజామాజీ సర్పంచ్ గీత విట్టల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడిగి నరసింహా మేకల మహేష్ రెడ్డి, నల్ల నరేష్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నరు.

# మాజీ కౌన్సిలర్ సాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నవీన్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆవుల సాయి జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర నాయకులు ధారా నవీన్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖఃసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# మితిన్ కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం

## - అందజేసిన మాజీ కౌన్సిలర్ చేగూరి రాజేందర్ రెడ్డి (పెద్ద రాజు )





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 26:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గం లోని చటాన్ పల్లి లోని రామ్ నగర్ కాలనీ కి చెందిన మితిన్ నిరుపేద కుటుంబానికి ఎంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారి బాధలను అర్థం చేసుకొని రూ 10 వేలు ఆర్థిక సహాయం అందజేసిన మంచి మనసున్న వ్యక్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ చేగురి రాజేందర్ రెడ్డి (పెద్ద రాజు) తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని భరోసా ఇస్తున్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శేఖర్ గౌడ్ , ఖలిద్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 26:** రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షులు నీల స్వామి యాదవ్ దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య




# పాలఉత్పత్తి దారుల సహాయక సహకార ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో పాలఉత్పత్తి దారుల సహాయక సహకార ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్ది పాండురెడ్డి చైర్మన్ గా మరియు మర్ల లక్ష్మి మరియు జక్క ఇంద్ర రెడ్డి డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగిలిపాక అభివృద్ధి ప్రదాత ముద్దసాని కిరణ్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భీమనబోయిన బిక్షపతి, మాజీ సర్పంచ్ శంకరయ్య, పాల సంఘం డైరెక్టర్లు గుండెపురి అంజయ్య, అమ్మిరీశెట్టి శ్రీనివాస్, గుండాల రమేష్, మాజీ ఛైర్మన్లు మర్ల నరసింహ,పబ్బు సత్తయ్య, కొండమీది సురేందర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్క శ్రీనివాస్ రెడ్డి ,మర్ల మల్లయ్య, జడిగే మహేష్, జక్క సంజీవరెడ్డి, జక్క సంజీవులు, మొగిలిపాక దుర్గయ్య,పబ్బు అంజయ్య, గుండెపురి ఉపేందర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి రక్తదాన శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మరియు పట్టణంలో నిర్వహించిన ప్రశాంత్ నగర్ మాజీ కౌన్సిలర్ ఆవుల సాయి జన్మదినం సందర్భంగా స్వామి వారి పాదాల వద్ద కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వారి జన్మదిన సందర్భంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మరియు రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు డిసిసిబి మాజీ చైర్మన్, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలు వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు పొట్టబత్తిని మల్లికార్జున్ మాతృమూర్తి వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని ఆలేరు తాజామాజీ శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, కటకం స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, పార్టీ సీనియర్ నాయకులు కటకం వెంకటేశం, బింగి బాలరాజు, కలకుంట్ల పోచయ్య, కటకం చిన్న వెంకటేష్, లోక శ్రీశైలం, యువజన నాయకులు గంధమల్ల సురేష్, పిట్టల వెంకటేష్, మోత్కుపల్లి బాలకృష్ణ, కటకం పృధ్విరాజ్, ఉచ్చేంతల కవీందర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

**● కెవిపిఎస్ ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమాలు ● జిల్లా కార్యదర్శి దూడ్డెల రామ్మూర్తి**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 26:** లౌకిక ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉన్నదని దానిని కాపాడుకోవడానికి ప్రజలతో కలిసి కెవిపిఎస్ సామాజిక ఉద్యమాలను నిర్వహించాలని జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపునిచ్చారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పెరమండ్ల జగన్నాథ భవనంలో కెవిపిఎస్ రాజకీయ శిక్షణ తరగతులు రెండు రోజులతో ముగిశాయి. పెట్టుబాడీ దారి సమాజంలో దోపిడీ పద్ధతులపై ఎస్ఎం రెడ్డి క్లాస్ బోధించగా, "సంఘం నిర్మాణం- కెవిపిఎస్ కర్తవ్యాలు" అంశంపై దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్రపతి హెూదాలో ఉన్న దళితులకు వారికి సైతం ఈ దేశంలో అవమానాలు జరుగుతున్నాయని, రామ మందిరం, గుడి ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్రపతిని అవకాశం కల్పించకుండా మనోధర్మ సిద్ధాంతంతో బిజెపి, ఆర్ఎస్ఎస్ ఈ దేశాన్ని పాలిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో ఆర్థిక సామాజిక సమానత్వం రాకపోగా,దేశ సంపదనంతా ఉన్నంత వర్గాలకు దోచిపెడుతూ అట్టడుగు వర్గాలను ఆకలితో చస్తున్న దేశ ప్రధాని పట్టించుకోరు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పడిన రాజ్యాంగం ప్రమాదపు అంచుల్లో ఉందని దానిని రక్షించుకోవడం కెవిపిఎస్ కర్తవ్యంగా పని చేయాలన్నారు.చాప కింద నీరుల కుల వివక్షత రూపాలు కొనసాగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.వీటిని అరికట్టవలసిన అధికారులు చేసేది ఏం లేక చేతులు ఎత్తేసారని అవమానానికి ఆవేదనకు గురవుతున్న వారికి కెవిపిఎస్ అండగా నిలుస్తుంది అన్నారు. అర్హులైన దళితులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు అవకాశాలు కల్పించాలని కోరారు. రానున్న కాలంలో జరగబోయే సామాజిక ఉద్యమాలకు ప్రజలను సంసిద్ధం చేయాలన్నారు. ఈ క్లాసులకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా, జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, జిల్లా నాయకులు చింత ఎల్లయ్య, మందుల మహేందర్, శేషం ప్రశాంత్, పులిపాటి నాగరాజ్, సోమవరపు ఎల్లయ్య, మచ్చ వెంకన్న, వెంకట్ రాములు, బాణాల ఎల్లయ్య, సిహెచ్ రేణుక, గంగుల రాణి, దుర్గం మానస, దైద శాంత కుమారి, శెట్టి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్‌ను సన్మానించిన పిట్టల బాలరాజు






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కుటుంబ సమేతంగా గురువారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దైవ దర్శనం కోసం వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిద్దెల జితెందర్ మాట్లాడుతూ సియం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సహకారాలతో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సేవాదళ్ పార్టీ బలోపేతం కొరకు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ బూత్ స్థాయి గ్రామస్థాయి బలోపేతం చేసి రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అయిదు వందలకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లు ఉచితం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాలు ప్రజలలోకి విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని అన్నారు. రేషన్ బియ్యం ఇవ్వడం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు 5 లక్షల వరకు ఇల్లు కట్టుకునే వారికి ఇల్లు కట్టుకోవడం జరుగుతుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు ప్రతి ఒక్కరు కష్టపడి గెలిపించు కుందామని అన్నారు. పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ జితేందర్ కుటుంబ సభ్యులు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని భవిష్యత్తులో ఎమ్మెల్సీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ జాయింట్ సెక్రెటరీ సుబ్బారి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, ఉప్పునూతల రాజశేఖర్, అధ్యక్షులు సేవాదళ్ సురేష్, డాకూర్ ప్రకాష్, జల్తారాజ్ రాజు గౌడ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులోని ముడిగే ప్రాంతంలో చెక్‌డాం నిర్మించాలి

**● సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గురువారం రోజు సిపిఎం ఆధ్వర్యంలో ఆలేరు వాగులో కొలనుపాక రోడ్డులోని ముడిగే ప్రాంతంలో వాగుని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆలేరు పట్టణంలోని ముడిగే ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. గత సంవత్సరంలో నెలలకొద్ది వాగులో నీరు ప్రవహించినప్పటికీ వాగులో నీరు స్టోరేజ్ కాలేదని దీనివల్ల పట్టణంలోని రైతులకు నీటి సమస్య పరిష్కారం కాలేదని ఈ ప్రాంతంలో నీటిమట్టం పెరగకపోవడం వలన తాగునీటి సమస్య ఉందని అన్నారు. ప్రవహిస్తున్న నీరు వాగులో నిల్వ ఉండకపోవడం వలన యధావిధిగా కింది ప్రాంతానికి వెళ్లిపోయిందని ఈ ప్రాంతంలో స్టోరేజ్ కాలేదని ఆయన అన్నారు. గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో రైతుల సమస్యను తక్షణ పరిష్కారం కోసం ఈ ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలని ఈ ప్రాంతమంతా వ్యవసాయ భూములలో అనేక మంది రైతులు వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారని గత సంవత్సరం సాగునీరుకు అనేక అవస్థలు పడ్డారని ఆయన అన్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే వెంటనే కల్పించుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ ప్రాంతంలో చెక్ డాం నిర్మాణం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోనిరావాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ ,సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, నాయకులు మోరిగాడి రమేష్ వడ్డేమాన్ బాలరాజు, ఎంఏ మతిన్, బర్ల సిద్ధులు ,కొరూటూరి ఉపేందర్, పాల్గొన్నారు.

# జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 26:** గ్రామపంచాయతీ కార్మికులకు గత 3 నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం మహబూబాబాద్ లో జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) హరిబాబుకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పనిచే చేస్తున్న కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 వేల మంది కార్మికులు 12వేల గ్రామాలలో పారిశుద్ధ్యం,కరెంట్ సరఫరా, నీటి సౌకర్యం తదితర పనులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకి వేతనాలు పెండింగ్ పెట్టడం సరికాదన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖున ఇతర ఉద్యోగులతో పాటు గ్రామపంచాయతీ కార్మికులకు కూడా వేతనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.జీవో 60 ప్రకారం జీతాలు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యూట్ చట్టాల అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 51 రద్దు చేయాలని, అందర్నీ పర్మిట్ చేయాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ప్రమాద మరణానికి 10 లక్షలు ఇవ్వాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ వర్కర్ల అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని మరిన్ని డిమాండ్ల పరిష్కారం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలియజేశారు. స్పందించిన డిపిఓ వీలైనంత తొందరలో బకాయి వేతనాలు అందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,పరశురాములు,సోమ నరసయ్య, బికు పాల్గొన్నారు.

# ఎవ్వరైనా ఎమ్మెల్యే పేరు చెప్పుకొని దందాలకు పాల్పడితే సహించేది లేదు

**● ఇందిరమ్మ ఇళ్లలో అవినీతికి పాల్పడితే ఈ సెల్ నెంబర్ 8328473007కు సమాచారం అందించండి... ఎమ్మెల్యే డా" మురళీ నాయక్**






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 26:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్,కాంగ్రెస్ ప్రభుత్వం అబివృద్ధి,సంక్షేమం తో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పూర్తి భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల రిత్య ఆరోగ్యశ్రీ 10లక్షల వరకు పెంచిన గొప్ప కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారి కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి,రాష్ట్ర రైతులకు పెద్ద ఊరటను అందించిన ఘనత ఇందిరమ్మ ప్రజాప్రభుత్వానిదే అన్నారు.దేశ చరిత్రలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. రైతుభరోసా పథకాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎలాంటి పరిమితులు, షరతులు విధించకుండా వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న మొత్తం విస్తీర్ణానికి పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించింది అని అన్నారు.ఎకరాకు ?12,000 రైతు భరోసా 1.49 కోట్ల ఎకరాలకు నిధుల విడుదల చేయడంతో రైతుల కళ్ళలో ఆనంధోత్సాహం కలుగుతుంది అని,రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చామని,రైతులకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సబ్సిడీ గ్యాస్,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.మహబూబాబాద్ నియోజకవర్గంలో కేసముద్రం మున్సిపాలిటీ, మహబూబాబాద్ మున్సిపాలిటీకి 150 కోట్ల రూపాయల తో చేపట్టనున్న పలు అబివృద్ధి పనులకు భూమి పూజ మరియు శంకుస్థాపనలకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి చేతులు మీదుగా ఈ కార్యక్రమము నిర్వహించబడుతుంది కావున అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయగలరు అని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని గతంలో కంటే మెరుగైన అభివృద్ధి చేస్తూ ముందుకు వెళు_తున్నామన్నారు నామీద చేసే దుష్ప్రచారాలు నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా దగ్గరికి నేరుగా రాకున్నా నేను మీకు ఇబ్బందులు కలగొద్దని ఒక ఉద్దేశంతో డయల్ యువర్ ఎమ్మెల్యే 8328473007 నెంబర్ పెట్టాను మీరు ఫోన్ కాల్ చేసి మీ సమస్య తెలియజేస్తే త్వరితన సమస్య పూర్తి చేసే విధంగా కృషి చేస్తారన్నారు దయచేసి ప్రతి ఒక్కరు ఈ యొక్క సేవలను సద్వినియోగపరుచుకొని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలీల్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ మండల అధ్యక్షులు, మిటకంటి రాంరెడ్డి,మాజీ కౌన్సిలర్ పోతురాజు రాజు, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి,పట్టణ నాయకులు రామరాజు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు , మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా రేవంత్ రెడ్డి?

**- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 26:** రైతులను మోసం చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా రేవంత్ రెడ్డి అని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు, గురువారం నాడు రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామ మహిళలతో ఆయన మాట్లాడారు, కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోయామని, తులం బంగారం ఊసే లేదని వారు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తితో తమ గోడును వెళ్లబోసుకున్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ సర్కార్ రైతు సంబరాల పేరిట హడావుడి చేస్తోందని చిరుమర్తి ఫైర్ అయ్యారు, రైతుల్ని నిండా ముంచి నమ్మిచ్చి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాల అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు, రైతును రాజును చేయాలన్న ఉద్దేశ్యంతో పంటకు పెట్టుబడి సాయంగా కేసీఆర్ గారు ప్రారంభించిన పథకం ద్వారా గత 9 ఏండ్లలో రైతు బంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడతల్లో సుమారు 75,000 కోట్లు జమ చేసాడు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి సారి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి 7500 కాకుండా 5000 ఇచ్చి, రెండో విడతా పూర్తిగా ఎగ్గొట్టి,మూడో పంటకు 4 ఎకరాల పైన ఉన్న రైతులందరికీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? అంటూ ఆయన ప్రశ్నించారు, సగం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా? అన్ని రకాల వడ్లకు బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకు అని మాటమార్చి బోనస్ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా అంటూ ఫైర్ అయ్యారు, రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయకుండా రైతు నడ్డి విరించిందని ఆవేదన వ్యక్తం చేశారు, కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని రైతు భరోసా వేసి సంబరాలు చేస్తున్నారన్న విషయం రైతులకు స్పష్టంగా అర్థం అయ్యే రైతు సంబరాల్లో రైతులెవ్వరు పాల్గొనటం లేదన్నారు, ఇది ఎన్నికల స్టంట్ గానే రైతులు చూస్తున్నారనీ, ఇప్పటికైనా సంబరాల పేరిట ఎన్నికల డ్రామాలు ఆపి రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు...

# ఎలికట్ట గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ ఎక్స్రే పరీక్షలు

**● డాక్టర్ స్రవంతి చించోడు వైద్యాధికారి ● టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో 150 మంది పరీక్షలు..**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 26:** రంగారెడ్డి జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ పాపారావు ఆదేశానుసారము, షాద్ నగర్ డివిజన్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు ఏరియా, సబ్ సెంటర్ ఎల్లికట్ట గ్రామంలో డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ... టి.బి అనేది మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్లోసిస్ అనే సూక్ష్మ క్రిమి వలన వ్యాపిస్తుందని చెప్పారు. టీ.బి రోగము ఉన్నవాళ్లు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వారి తుంపర్ల ద్వారా గాలిలో వ్యాప్తి చెంది ఇతరులకు టీ.బీ వ్యాధి వస్తుందని తెలియజేశారు. టి .బి.లక్షణాలు ఇలా ఉంటాయని, రెండు వారాలకు మించి దగ్గు మరియు జ్వరము ఉండడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి బరువు తగ్గటం, చాతిలో నొప్పి మరియు తగ్గినప్పుడు రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్న వారందరూ కూడా గల్ల పరీక్ష మరియు ఎక్స్ రే పరీక్ష చేయించుకున్నట్లయితే టీ.బీ వ్యాధి ఉన్నది లేనిది తెలుస్తుందని అన్నారు.పై లక్షణాలు ఉన్నవారు గల్ల పరీక్ష మరియు ఎక్స్ రే పరీక్షలు ఉచితంగా ప్రభుత్వాసుపత్రిలో చేస్తారని చెప్పారు. ఎవరికైనా టీ.బీ ఉందని పరీక్షలో తేలినట్లయితే వారికి ప్రభుత్వమే దాదాపు 8 వేల రూపాయల విలువ గల మందులు ప్రభుత్వము వారు ఉచితంగా ఇస్తారని, ఆ మందులు రెగ్యులర్ గా 6 నెలలు మ్రింగినట్లయితే టీ. బి వ్యాధి తప్పకుండా నయమవుతుందని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు తెలియజేశారు. అలాగే ప్రభుత్వము టీ.బీ రోగం ఉన్నవారికి , ప్రభుత్వము వారు మంచి పోషకాహారము తీసుకోవాలని ఉద్దేశముతో పేషెంట్ యొక్క ఖాతాలో ప్రతినెలా 1000 రూపాయలు వేస్తారని చెప్పారు. ఈ 1000 రూపాయలతో పేషెంట్ వారు బియ్యం, పప్పు దినుసులు, గుడ్లు, పాలు మరియు తాజా కూరగాయలు కొనుక్కోవడానికి ఉపయోగించాలని చెప్పారు. టీ.బీ రోగస్తులు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి, క్రమం తప్పకుండా మందులు కచ్చితంగా వాడాలి అని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు తెలియజేశారు. ఈ టీ.బి ముక్త భారత్ అభియాన్ ప్రోగ్రాంలో 150 మందికి ఓ.పి చూడడం జరిగిందని, 65 మందికి హెచ్ఐవి పరీక్షలు చేయడం జరిగింది అని, 36 ఎక్స్రే పరీక్షలు చేయడం జరిగిందని జె.శ్రీనివాసులు తెలియజేశారు. అలాగే హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్ గురించి వ్యాధి ఎలా వస్తుంది? ఏ విధంగా వ్యాపిస్తుంది అని, ఎయిడ్స్ రాకుండా ఉండాలి అంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా తెలియజేశామన్నారు. అనంతరం డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ... టీ.బీ లక్షణాలు ఉన్న వారందరూ కూడా తప్పకుండా గల్ల పరీక్ష మరియు ఎక్స్రే పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం ఇచ్చే ఖరీదైన ఉచిత మందులు వాడినట్లయితే టీ. బి తప్పకుండా నయం అవుతుందని తెలియజేశారు. అలాగే మీ గ్రామంలో ప్రతిరోజు ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ వస్తారు , వీరితో బీపీ షుగరు పరీక్షలు చేయించుకొని తగిన మాత్రలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చించోడు డాక్టర్ స్రవంతి , ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ ప్రవీణ, ఆర్ బి ఎస్ కే వైద్యాధి కారి డాక్టరు విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ లు చంద్రకళ , అమృత, టి.బి సూపర్వైజర్లు షఫీ మరియు రవికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ లు అశోక్, సలాం ఖాన్, డిస్టిక్ ఐ సి టి సి సెంటర్ గీతాలు సార్, ఏఎన్ఎం లు సుమతమ్మ ,సుజాత, సునీత మరియు ఆశలు పాల్గొన్నారు.

# కురివిలో 5న జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా కదలిరండి

**సాలార్ తండా సిపిఐ శాఖా మహాసభలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్....బి అజయ్ సారథి రెడ్డి పిలుపు**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 26:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సాలార్ తండా మహాసభ గోపి అధ్యక్షత వహించగా సిపిఐ మహబూబాద్ మూడవ జిల్లా మహాసభలు జూలై 5, 6న కురవి మండల కేంద్రంలో జరుగుతున్నాయని జయప్రదం చేయాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి పిలుపునిచ్చారు. మొదటి రోజు జులై ఐదు వేల మంది తోటి జరిగే భారీ బహిరంగ సభకు ఈ ప్రాంతాన్నించేది వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. మొదటి రోజు బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూననేని సాంబశివరావు విచ్చేస్తున్నారని పిలుపునిచ్చారు. ఆరవ తేదీన జరిగే ప్రతినిధుల సభకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ జాటో రామచంద్రు నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని ప్రతినిధుల మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర ఉద్యమంలో పోరాడిన చరిత్ర ఉందన్నారు నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి అనంతరం జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించిందన్నారు మానుకోట జిల్లా కావడంలో సిపిఐదే కీలక పాత్ర అని పిలుపునిచ్చారు ఈ ప్రాంతంలోని ప్రజా సమస్యల పరిష్కారానికై అనునిత్యం పోరాడుతామని అన్నారు ఈ సందర్భంగా సాలార్ తండా శాఖా మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, దేశ పల్లి నవీన్, కేదాసు రమేష్, జమున, నరేష్, డప్పు శ్రీను, రాము, గోపి, పాల్ తీయ కిషన్, రాములు, వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ బస్సుల నిర్వహణలో నిబంధనలు పాటించాల్సిందే...

**● షాద్ నగర్ ఆర్టీవో వాసు ● విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించాలి**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 26:** విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించేలా చూడాలని, స్కూల్ బస్సుల నిర్వహణ బాధ్యత పూర్తిగా ఆయా పాఠశాలల యజమాన్యాలదే అని విద్యార్థుల భద్రతకు సంబంధించి ఏ చిన్నపాటి రాజీ కూడా ఉండదని షాద్ నగర్ ఆర్టీవో వాసు అన్నారు. గురువారం షాద్ నగర్ ఆర్టివో కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో స్కూల్ బస్సుల నిర్వహణ వాటి భద్రతా ప్రమాణాలపై ఆర్టిఏ కఠినమైన మార్గదర్శకనులను అమలు చేస్తుందని, విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం అందించకపోతే ఆయా విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో విద్యార్థుల ప్రయాణం పట్ల అజాగ్రత్తగా ఉన్న పాఠశాలలకు హెచ్చరికలు జారీ చేశామని, ఇలాంటివి పునరావృత్తం అయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా బస్సుల సామర్థ్యానికి మించి అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించి వాహనాలను నడిపిన, డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించిన సహించేది లేదన్నారు. సరైన ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా బస్సులు నడిపితే వాటిని సీజ్ చేయడంతో పాటు పాఠశాల యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇకపై తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఆర్టీసీని బలోపేతం చేయండి

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**- టీజీఆర్టీసీ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 26:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ)ని మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్టీసీ సిబ్బందిని కోరారు. గురువారం శాసనసభ కమిటీ హాల్‌లో టీజీఆర్టీసీ పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ కాంతారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ తాత మధు, మరియు శాసనసభ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం అమలు కోసం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 1045 కోట్లు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 3616 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.ఆర్టీసీని మరింత పటిష్టం చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని ఆయన ఆర్టీసీ అధికారులను, సిబ్బందిని కోరారు. 2014-2023 సంవత్సరాలకు సంబంధించిన ఐదు ఆడిట్ పారాలను కమిటీ ఈ సందర్భంగా సమీక్షించింది. ఆర్టీసీకి చెందిన సొంత స్థలాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ ఉన్నతాధికారులపై ఉందని, దీనిపై వారు చొరవ చూపాలని వీర్లపల్లి శంకర్ అన్నారు. అలాగే, ఆర్టీసీ సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఖాళీ స్థలాలను లీజుకు ఇచ్చినట్లయితే, గడువు ముగిసేలోపు కొత్త టెండర్లను పిలిచి ఆర్టీసీ ఆదాయాన్ని పెంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ స్పెషల్ సెక్రటరీ ఉదయ్ కుమార్, తెలంగాణ ఆడిట్ జనరల్ మాధవితో పాటు ఇతర ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

● ఆర్ఎంపి రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమారస్వామి




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), జూన్26:** నేటి ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలనిఆర్ఎంపి రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమారస్వామి పిలుపునిచ్చారు. భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో నేటి ఉచిత వైద్య శిబిరాన్ని ఆర్ఎంపి రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమారస్వామి ఆధ్వర్యంలో కొంపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్భంగా వంగ కుమారస్వామి మాట్లాడుతూ... వంగ వెంకటమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగామెడికవర్ హాస్పిటల్,లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్ మరియు లయన్స్ క్లబ్ సహకారంతో ఈ శిబిరంలో గుండెకు సంబంధించిన ఈసీజీ,బీపీ,షుగర్ పరీక్షలు,కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయనీ తెలిపారు.కొంపల్లితో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జూన్ 26:** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు.ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ల ఆధ్వర్యంలో గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి డీఎస్పీ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. యువత మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్య త్ చిన్నాభిన్నం కావడంతో పాటు సమాజంలో అభాసుపాలు అవుతారన్నారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100, 1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షులు దొనికెన కుమారస్వామి,సిఐ గణేష్, ఎస్సైలు ఉపేందర్, రాంజీ నాయక్, రమేష్, క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## తొర్రూర్ మున్సిపల్ కమిషనర్‌గా
# వక్కాల శ్యాంసుందర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జూన్ 26:** తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా వక్కాల శ్యాంసుందర్ గురువారం పదవి బాధ్యత స్వీకరించారు మున్సిపల్ ఉద్యోగులు సాదరంగా స్వాగతం పలికి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వక్కాల శ్యాంసుందర్ మాట్లాడుతూ.గతంలో మందమర్రి శానిటరీ ఇనస్పెక్టర్ గా విధులు నిర్వహించానని పదోన్నతిలో భాగంగా తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా ప్రమోషన్ రావడం తో సంతోషంగా ఉందన్నారు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పట్టణ ప్రజలు కూడా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టస్వామి. జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం. సానిటరీ ఇన్స్పెక్టర్ కొమ్ము దేవేందర్. వార్డ్ ఆఫీసర్లు పట్టాభి. ప్రభాకర్. కనకరాజు. సుధాకర్. నవీన్. రాంబాయి. లావణ్య. రేణుక . ఉపేంద్ర శ్రీకాంత్ మీనేష్. రవీందర్. పవన్ కళ్యాణ్. బిల్ కలెక్టర్ లు వెంకట్రాం శంకర్. ప్రశాంత్ ఉపేందర్. మహేందర్. కరెంట్ సోమయ్య. శ్యామ్. జవాన్లు. వెంకన్న. మురళి మహేష్. నరసమ్మ.మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మత్తును వదలండి.. మనుషులుగా మారండి..

● లింగారెడ్డిగూడెంలో అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినం.. ● సంకల్ప సమస్త ఆధ్వర్యంలో కార్యక్రమం.. ● పోలీసుల సహకారంతో గ్రామ పెద్దలకు అవగాహన, ర్యాలీ ● ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ సిఐ విజయ్ కుమార్




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 26:** మారకద్రవ్యాలు.. చైతన్యవంతమైన ప్రపంచానికి మనం దూరం చేస్తాయి.. విజ్ఞత కోల్పోయే విష సమాజానికి దగ్గర చేస్తాయి.. ఫలితంగా భవితవ్యం అంధకారమయం అవుతుంది.. జీవితం సర్వనాశనమవుతుంది.. అందుకే మత్తును వదిలి మనుషులుగా ముందుకు కదలాలని పిలుపునిస్తూ ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో సంకల్ప్ సమస్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మారకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. సంస్థకు చెందిన తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనగా గ్రామ కార్యదర్శి అర్జున్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేష్ గౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ మాధవి, మాజీ ఎంపీటీసీ భీష్మ రామకృష్ణ, కాటి మల్లేష్, శ్రీధర్ గౌడ్, షాబాద్ శంకరయ్య, ప్రతాప్ రెడ్డి, పిచ్చకుంట్ల కృష్ణయ్య, బస్తాపురం అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారకద్రవ్యాల వల్ల జరిగే నష్టాల గురించి గ్రామస్తులకు వివరించి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. **మత్తు అతి ప్రమాదకరం: సిఐ** మారకద్రవ్యాలైన, ఇతర ఏ మత్తు పదార్థాలైనా శరీరానికి హానిని కలిగించడమే కాకుండా పలు నేరాలకు కారణం అవుతాయని సీఐ విజయ్ కుమార్ పేర్కొన్నారు. యుక్త వయసులో, టీనేజీ వయసులో కూడా వీటిని అలవాటు చేయడం వల్ల చిన్నతనంలోనే నేరాలకు పాల్పడి చాలామంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండి నేరాలను నిరోధించడంలో తమకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సంస్థ నిర్వాహకుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామాన ఇలాంటి వ్యసనాలకు చెల్లు చీటీ ఇవ్వడం ద్వారా పల్లెలను స్వచ్ఛంగా తయారు చేయడమే తమ లక్ష్యం అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు, గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలో ఇలాంటివి కొనసాగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, నాయకులు, యువకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తొలి బోనం జాతరకు బయల్దేరిన షాద్ నగర్ నియోజకవర్గ కుమ్మరి సంఘం నాయకులు




**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 26:** గురువారం ఉదయం 10 :00 గంటలకు శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి గుడి, లోయర్ ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ లో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొలి బోనాల జాతరకు బయల్దేరిన షాద్ నగర్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు శ్రీ నడికూడ శ్రీశైలం మరియు ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది కులబంధువులతో హైదరాబాద్ కు బోనాల ఉత్సవాలు ఘనంగా జరిపించాలని బయల్దేరడం జరిగింది.

# యుద్ధభూముల్లో జీవితపోరాటం



బాంబుల దాడులు, సైనిక బలగాల కవాతు విన్యాసాలు, సైరన్ల హెచ్చరికలు, నగరాల విధ్వంసాలు.. ఇలాంటి అత్యంత భయానక వాతావరణంలోనూ తమ జీవనపోరాటం కోసం ఆరోగ్య సంరక్షకులుగా, నిర్మాణాల కూలీలుగా, తాపీ మేస్త్రీలుగా, ఎలక్ట్రీషియన్లు, పెయింటర్లుగా ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో ఎందరో భారతీయులు గత కొన్నేళ్లుగా మనుగడ సాగిస్తున్నారు. అక్కడి యూనివర్సిటీల్లోనూ ఎందరో భారతీయ విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ఇరాన్ దేశాల మధ్య కొన్ని రోజులపాటు యుద్ధం బీభత్సంగా సాగింది. ప్రవాస భారతీయులను స్వదేశానికి రప్పించాలన్న బాధ్యతతో భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధు పేరుతో అక్కడి భారతీయులను తరలించడం ప్రారంభించింది. పొరుగు దేశాలైన శ్రీలంక, నేపాల్ వాసులకు కూడా ఆపరేషన్ సింధు సహకరిస్తోంది. ఇప్పటివరకు ఇరాన్ నుంచి 2858 మందిని, ఇజ్రాయెల్ నుంచి 818 మందిని కేంద్ర ప్రభుత్వం రప్పించ గలగడం హర్షించదగిన చొరవే.అయితే గత కొన్నేళ్లుగా ఆ దేశాల్లో వివిధ వృత్తులు, ఉద్యోగాలు చేస్తూ బతుకుతున్న వారు మాత్రం తిరిగి భారత్‌కు రావడానికి ఇష్టపడడం లేదు. దేశాల యుద్ధం కన్నా తమ జీవన పోరాటం ముఖ్యమన్న అభిప్రాయం వారిలో కనిపిస్తోంది. ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక అభివృద్ధి దేశంగా ఎదుగుతున్న భారత్‌లో ప్రస్తుతం ఉంటున్న భారతీయుల్లో కొందరు ఆ దేశాలే తమ జీవనోపాధికి గమ్యస్థానాలన్న ఆకాంక్షను వెలిబుచ్చుతున్నారు. భారత ప్రభుత్వానికి ఇదో పెద్ద సవాలు. దేశంలో పౌరుల భద్రతకు ఢోకా లేదని, ఇతరత్రా సహకారం లభిస్తుందన్న కేంద్ర ప్రభుత్వ హామీలు ఉంటున్నా దాని ప్రభావం ఎంతవరకు పనిచేస్తుందో ప్రశ్నార్థకం. ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో ప్రస్తుతం ఉంటున్న భారతీయుల్లో కేవలం 10 నుంచి 12 శాతం మంది మాత్రమే స్వదేశం భార త్‌కు తిరిగి వస్తున్నారని ఇజ్రాయెల్ లోని ప్రవాస భారతీయ ప్రతినిధులు చెబుతున్నారు.ఇజ్రాయెల్‌లో 15,000 మంది భారతీయులు ఆరోగ్య సంరక్షకులుగా ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిలో చాలామంది తెలంగాణ, కేరళ రాష్ట్రాలకు చెందినవారే. ఇజ్రాయెల్‌లో తెలంగాణ ఆరోగ్య సంరక్షకులు నెలకు రూ. 1,50,000 వరకు సంపాదిస్తున్నారు. ఆహారం, వసతి తదితర సౌకర్యాలు వీరికి ఉచితంగా లభిస్తున్నాయి. ఇటువంటి సౌకర్యాలు స్వదేశం భారత్‌లో తమకు లభిస్తాయా అన్న ప్రశ్న ఎదురవుతోంది. 'సంఘర్షణ అన్నది తమకు కొత్తేమీ కాదు. హమాస్, హెజ్బొల్లా, హౌతీస్ ఇలా ఎన్నో ఉగ్రవాద గ్రూపుల నుంచి నిత్యం తమకు సంఘర్షణలు ఎదురవుతూనే ఉన్నాయి. కానీ ఇజ్రాయెల్ ఐరన్‌డ్రోమ్ మమ్మల్ని నిత్యం రక్షిస్తోంది. స్కూళ్లు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్, అపార్టుమెంట్లు ఇలా ప్రతిచోట భూగర్భ బంకర్లు ఉన్నాయి. అందువల్ల మా భద్రతకు ఎలాంటి ముప్పు ఉండదు' అన్న నమ్మకం ప్రవాస భారతీయుల్లో కనిపి స్తోంది. ఇక విద్యార్థుల చదువుల విషయానికొస్తే ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో చదువులకయ్యే ఖర్చు భారత్‌తో పోలిస్తే చాలా తక్కువ. ఒక్క ఇరాన్‌లోనే 4000 మంది భారతీయ విద్యార్థులు చదువుకొంటున్నారు. వీరిలో సగానికి సగం మంది కశ్మీర్ విద్యార్థులే. భారత్‌లో ఎంబిబిఎస్ సీటు ప్రైవేట్ కాలేజీల్లో సంపాదించాలంటే రూ. కోటి వరకు ఖర్చు పెట్టవలసివస్తుంది. అదే ఇరాన్‌లో మొత్తం ఎంబిబిఎస్ కోర్సుకు రూ. 30 లక్షలు మాత్రమే ఖర్చవుతుంది. దీనికి కారణం ఇరాన్‌లో యూనివర్సిటీలకు అక్కడి ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోంది.2023 లో భారత్ ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం ఫలితంగా నిర్మాణ రంగం, నర్సింగ్‌ల్లో భారత కార్మికుల కోటా పెరిగింది. నెలవారీ వేతనాలు రూ. లక్ష దాటాయి. దీనికి తోడు వైద్య బీమా వంటి సౌకర్యాలు లభిస్తున్నాయి. ఇటువంటి ప్రయోజనాలు భారత్‌లో లభిస్తాయని ఊహించడం కష్టమే.ఇదిలా ఉండగా యుద్ధం జరిగే ప్రాంతాల్లో ఉద్యోగాలు, వృత్తులు చేయడం ప్రాణాలతో చెలగాటం. కానీ దీనికి ప్రవాసీయులు భయపడడం లేదు. పైగా యుద్ధం జరిగే చోట పనులు చేస్తే తమకు ఎక్కువ ఆదాయం లభిస్తుందని చెబుతున్నారు. స్వదేశంలో లభించే ఆదాయం కన్నా ఏడాదిలో ఐదు రెట్లు ఆదాయం సంపాదించవచ్చని అంటున్నారు. యుద్ధాల బాధితులమని వారు ఆవేదన చెందడం లేదు. అలా తమను గుర్తించవద్దని స్పష్టం చేస్తున్నారు. ఇటువంటి ప్రవాస భారతీయుల్లో అనేక మంది ఆర్థికంగా, సామాజికంగా బాగా వెనుకబడిన వారే కావడం గమనార్హం. స్వదేశంలో తమకు తగిన వేతనాలు ఎక్కువగా లభిస్తాయన్న ఆశ వారిలో కలగడం లేదు. అందుకే ఇజ్రాయెల్,



ఇరాన్ యుద్ధోన్మాద దేశాలైనప్పటికీ, తమ బతుకులకు ఆసరా కల్పించే దేశాలన్న నమ్మకం వారిలో కనిపిస్తోంది.ఇక భారతీయులను తరలించే రిస్కు ఆపరేషన్లు కూడా వారికి కొత్తేమీ కాదు. 2023 ఏప్రిల్ మే నెలల్లో 3000 మంది కన్నా ఎక్కువ మంది భారతీయులు సూడాన్ నుంచి ఆపరేషన్ కావేరీ ద్వారా విమానాల్లో భారత్‌కు తరలి వచ్చారు. అంతకు ముందు 1990లో మొదటి గల్ఫ్ యుద్ధంలో భారతీ యులను తరలించడం జరిగింది. 2015 లో యెమెన్ నుంచి ఆపరేషన్ రాహత్ పేరున, అలాగే 2022లో ఉక్రెయిన్ నుంచి భారతీయ పౌరులను తరలించే ప్రయత్నాలు జరిగాయి. యుద్ధ భూముల్లో వ్యక్తిగత భద్రత కన్నా ఆర్థిక భద్రత, కుటుంబ సంక్షేమం ప్రాధాన్యాలుగా ఉంటున్నాయి. పొరుగున ఉన్న గాజా లో యుద్ధ భయానక సంఘటనలు, పౌరుల మరణాలు, విధ్వం సాలు ఎక్కువగా సాగుతున్నప్పటికీ, అవేవీ వీరు పట్టించు కోవ డం లేదు. యుద్ధవ్యూహాల కన్నా మనుగడ వ్యూహాలే ముఖ్యం అన్న లక్ష్యంవీరినియుద్ధభయం లేకుండా ముందుకు నడిపిస్తోంది.